క్లుప్తంగా

16న వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల 16న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవారం తెలిపారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు కొండతిరుగుడు ఉత్సవం

సంగం: సంక్రాంతి సందర్భంగా సంగంలో కొలువైన సంగమేశ్వరస్వామి కొండ తిరుగుడు ఉత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవం జరిగే కొరిమెర్ల, తలుపూరుపాడు, తరుణవాయి గ్రామాలను సీఐ వేమారెడ్డి, ఎస్సై రాజేష్ సందర్శించి ప్రశాంతంగా ఉత్సవాన్ని జరుపుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. వారి వెంట ఈఓ ప్రసాద్ ఉన్నారు.

వైభవంగా చప్పరోత్సవం



సంగం: స్థానిక కామాక్షిదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో చప్పరోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. అలాగే తిరుమనకొండపై ఉన్న రాజరాజేశ్వరీదేవి జ్ఞానపీఠంలో పీఠాధిపతి రాజరాజేశ్వరానందస్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు.

హెల్మెట్‌తో ప్రాణరక్షణ



దుత్తలూరు: హెల్మెట్‌తో ప్రాణరక్షణ పొందవచ్చని, ద్విచక్ర వాహనదారులు విధిగా ధరించాలని ఎస్సై పీ ఆదిలక్ష్మి సూచించారు. మండలంలోని తెడ్డుపాడు నుంచి దుత్తలూరు వరకు పోలీసులు ప్రజాప్రతినిధులతో కలిసి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

అనుమసముద్రంపేట: ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏఎస్‌పేట ఎస్సై సైదులు అన్నారు. మండలంలోని హసనాపురం వద్ద వాహనదారులకు రోజాపూలను అందజేసి ట్రాఫిక్ నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు.

ఆనందోత్సాహాలతో భోగి



దుత్తలూరులో దీవిస్తున్న బుడబుక్కల



ఆత్మకూరులో ముగ్గుల పోటీలు

కావలి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల ప్రజలు భోగి పండగను సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. వేకువజామునే లేచి తమ ఇళ్ల ముంగిట భోగి మంటలను వేశారు. అనంతరం భోగి స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించి ఆలయాలను దర్శించుకుని పూజలు చేశారు. చిన్నారులపై భోగిపండ్లు పోసి దీవించారు. అనంతరం ఇళ్ల వద్ద బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు. అల్లూరు మండలం ఇస్కపల్లిలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, జలదంకిలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

-సాక్షి, నెట్‌వర్క్



సంగంలో భోగి మంట వేస్తున్న యువత



ఆత్మకూరురూరల్ భోగిని ఆస్వాదిస్తున్న చిన్నారులు

ఘనంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఆత్మకూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



సంగంలో..

ఆత్మకూరు/మర్రిపాడు/సంగం/చేజర్ల: ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సీనియర్ నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు నేతృత్వంలో భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. మర్రిపాడులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలోనూ వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో విక్రమ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి పంచారు. సంగంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ కరిముల్లా, పెరుమాళ్ల రవీంద్రబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చేజర్లలో ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్‌రెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.



చేజర్లలో



మర్రిపాడులో..

●ఆత్మకూరు: పట్టణంలోని యాదవ వీధిలో శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను సోమవారం నిర్వహించారు. విజేతలకు సీఐ గంగాధర్ బహుమతులను అందజేశారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లిలోని పంచముఖ శక్తి గణపతి దేవస్థానంలో సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన యాగశాలను ప్రారంభించారు. అనంతరం అమ్మానాన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు చింతలపల్లి మధుసూదనశర్మ, డీసీపల్లి కోదండ రామాలయ అర్చకులు చింతలపల్లి వెంకటేశ్వరశర్మ, అచ్చమాంబ, పంచముఖ శక్తి గణపతి దేవస్థానం అర్చకులు పాశర్లపూడి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు మహాభారతంపై క్విజ్, చిన్నారులకు కుర్చీలాట నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజే



శారు. అనంతరం క్రికెట్ పోటీలను కంచి పరమేశ్వరరెడ్డి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. జంపన భాగ్యలక్ష్మి, వెలుతుర్ల వీరయ్య, రేవూరు భరత్‌వంశీరెడ్డి, జయంత్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట శివారెడ్డి మిత్రబృందం, వైఎస్సార్‌సీపీ జిల్లా యాక్టివిస్ట్ సెక్రటరీ చిట్టెం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



ఉదయగిరిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై ఇంద్రసేనారెడ్డి

ఉదయగిరి: యువత క్రీడల్లో రాణించాలని ఎస్సై ఇంద్రసేనారెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని కృష్ణారెడ్డిపల్లెలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శనివారం ఎస్సై బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఎంతో నమ్మకంతో చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొచ్చేలా ప్రయోజకులు కావాలన్నారు.

వరికుంటపాడు: సంక్రాంతిని పురస్కరించుకుని వరికుంటపాడులో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై రఘునాథ్ ప్రారంభించారు. సంక్రాంతి సెలవుల్లో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. యువత క్రీడల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు.

సీతారామపురం: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదురుగా గల క్రీడా ప్రాంగణంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ నాయకుడు ముడమాల రమేష్‌రెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు, నాల్గో బహుమతి రూ.3 వేలు, ఐదో బహుమతి రూ.2 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆత్మకూరు: డీవైఎఫ్‌ఐ సంక్రాంతి ఆటల పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీలను డీవైఎఫ్‌ఐ సీనియర్ నాయకుడు బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ ఎం శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. ఆదిఆంధ్ర పాఠశాలలో మహిళా సంఘ నాయకురాలు కే లక్ష్మమ్మ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.

సోమశిల: అనంతసాగరం మండలం ఉప్పలపాడులో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన కుమారుడు ఉరిబిండి చేతన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.15వేలు, రన్నర్ జట్టుకు రూ.10వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తెలిపారు.

కలిగిరి: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో కలిగిరి షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఎస్సై ఉమాశంకర్ సోమవారం ప్రారంభించారు. నిర్వాహకులు ఆషిక్, హుమయూన్, ఫకీరయ్య, రసూల్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేత్రపర్వంగా గోదాదేవి కల్యాణోత్సవం



ఆత్మకూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు/వరికుంటపాడు: భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు పట్టణంలోని కన్యకాపరమేశ్వరి, అలఘునాథస్వామి ఆలయాలతో పాటు వరికుంటపాడులోని గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం నేత్రపర్వంగా నిర్వహించారు. గోదాదేవి, శ్రీవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు.

వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుల నియామకం



గానుగపెంట ఓబుల్‌రెడ్డి



చింతంరెడ్డి సుబ్బారెడ్డి



రేవనూరు శ్రీనివాసులురెడ్డి



పాలవల్లి మాలకొండారెడ్డి



కాటం రవీంద్రరెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులను జారీచేసింది. ఉదయగిరి కి గానుగపెంట ఓబుల్‌రెడ్డి, వింజమూరుకు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, కలిగిరికి కాటం రవీంద్రరెడ్డి, కొండాపురానికి చిమిలి రవీంద్ర, జలదంకికి పాలవెల్లి మాలకొండారెడ్డి, సీతారామపురానికి చింతంరెడ్డి సుబ్బారెడ్డి, దుత్తలూరుకు డీ వాసుదేవరెడ్డి నియమితులయ్యారు.